నాగపూర్ కమలా

"రవి"

"మంచిది. ఆఁ ఆఁ. వ్యవహారం అంతదాకా వచ్చిందన్న మాట" అన్నాడు ప్రొఫెసర్ కిరణశంకర్ అస్వస్థుడై.

ఎదురుగానున్న బుట్టలో పంద్రెండు కమలాపండ్లు చక్కగా పేర్చి వున్నాయి. చక్కని నీలిరుమాలు ఆ బుట్టమీద కప్పి వున్నది. ఆ రుమాలుమీద "సరససాంగత్య సుఖవికాసమునకన్న, దుస్సహ వియోగ భరమె మధురము" అని రంగురంగుల ఊలు దారాలతో కుట్టబడివున్నది. ఎవడో వెధవాయ్! ప్రణయగీతాలు వెలిగిస్తున్నాడు. వీడిసిగ్గు చితక ... అసలు సిసలైన నాగపూర్ కమలా...తాజా పండ్లు – ఆరముగ్గిన పసందైన పండ్లు. పెద్దపెద్దవి. మధురాతి మధురమైనవి. ప్రతిపండు తొడిమవద్దా రెండేసి ఆకులుగూడా వున్నవి. దూరంలో వున్న హృదయాధిదేవత నారాధించడానికై యీ పండ్లను కానుకగా పంపుతారు. ఆహా! ఎంత చక్కనిపండు.

ప్రొఫెసర్ కిరణశంకర్ భార్య కాళిందికి కమలాపండ్లంటే మహాయిష్టమని బహుశా వాడికి తెలిసివుంటుంది. అందుకే ఈ పండ్ల బుట్ట యిక్కడకు చేరింది.

"ఎవరుపంపారు? ఎందుకు పంపారు? కాళిందికీ అతనికీ సంబంధమేమిటి?" అనే ప్రశ్నలు ప్రొఫెసర్ గారి మెదడులో దూరి గ్రుద్దులాడసాగాయి. అతనికి చిరాకుఎక్కువైనది.

నౌకరునుపిలిచి "ఈపండ్లబుట్ట యిక్కడికెలా వచ్చింది?" అని ప్రశ్నించాడు.

"నాకు తెలియదు హుజూర్. ఎవరో ఒక యువకుడువచ్చి అమ్మగారికి సలాము పెట్టి ఈబుట్ట యిచ్చాడు."

"ఇంకేమైనా యిచ్చాడా?"

"నీలిరంగు కవరొకటి యిచ్చాడు."

"ఎక్కడున్నదది?"

"అమ్మగారు తమపెట్టెలో పెట్టి తాళము వేసుకొని బజారుకు వెళ్ళారు."

"బజారుకు వెళ్లిందా?" అవునుమరి తప్పకుండా వెడుతుంది. మరల అతనికేదో బహుమానం తీసుకొనిరావడానికై వెళ్లివుంటుందనుకున్నాడు ప్రొఫెసర్ మనసులో. ప్రొఫెసర్ హృదయం ఆరాటపడజొచ్చింది. అతనికి కోపంగూడా వచ్చింది.

ఈ రోజులలో చదువుకొన్న పిల్లలను పెండ్లిచేసుకుంటే యిదే అవస్థ. కామ సంబంధమైన కథలు చదువుతారు. పిచ్చి పిచ్చి సినిమాలన్నీ చూచి సినిమాతారల్లా తయారుకావాలనుకుంటారు. ప్రేమ వికృతిని ప్రదర్శించే చవకబజారు సినిమాలంటేనే వీరికి యెక్కువ అభిమానం. అనేకమంది వ్యక్తులతో స్నేహంచేస్తారు. ఎవరినో ఒకరిని ప్రేమిస్తారు. పరిస్థితు లనుకూలంగాలేక యింకొకరిని వివాహమాడతారు. ఇందుచే వియోగదుఃఖంతో జీవితాంతం యిరువురూ కుమిలి కుమిలి యేడుస్తూంటారు.

వీళ్లకు సిగ్గూ శరమూ లేదనుకుంటాను. పెండ్లి అయిన తరువాతనైనా కట్నాలు కానుకలు పంపగూడదనే జ్ఞానం వీళ్లకు లేదనుకుంటాను. ఈ వెధవెవడో పెండ్లికాక ముందు కాళిందిని ప్రేమించి వుండవచ్చు. పెండ్లి అయినతరువాత యిలా పండ్లబుట్టలు పంపవచ్చా? ఛా! ఛా.

అయితే కాళింది నన్నెందుకు వివాహమాడింది? నేనామెనేమీ బలవంతపెట్టలేదే? ఆమెతండ్రి నా వద్దకు వచ్చాడు. "నాకొక్క కుమార్తె వున్నది. నేను బారిష్టరునై సంపాదించిన ఆస్తిఅంతా ఆమెదే. ఈ సంవత్సరమే బి. ఏ. గూడా ప్యాసయింది. సంగీతము, కుట్టుపని మొదలైనవి గూడా వచ్చు. 'మీ రిరువురూ చిలకాగోరువంకల్లా కలిసిమెలసి మాయింట్లో తిరుగుతుంటే చూడాలనివున్నది' అన్నాడు. నేను సరేనన్నాను. అందుచేత నాకీప్రాయశ్చిత్తం జరిగింది.

ఈబుట్ట యివ్వాళ నాకండ్లబడింది. నాకు తెలియకుండా ఉత్తరాలు యెన్నాళ్లనుండి నడుస్తున్నవో? బహుశా రహస్యంగా యిరువురూ అప్పుడప్పుడూ కలుసుకొంటూ వుంటారుగూడా. అటు నేను కాలేజీకి వెళ్ళి రిసెర్చి లేబరేటరీలో మునిగిపోగానే యిక్కడ కాళింది — ఛీ. ఛీ. ఎంతటి కృతఘ్నురాలు. నేనామెను యెంతగానో నమ్మానే! ఆమె చేయవలసిన పనియిదేనా? ఓరి భగవంతుడా! ఈవిషపాత్ర నాకెందుకిచ్చావయ్యా! నాకంటే దౌర్భాగ్యుడింకెవరూ నీకు కనిపించలా?

అంతకంతకూ ప్రొఫెసరుగారికి కోపం యెక్కువ కాజొచ్చింది. కుర్చీమీదనుండి లేచాడు. గదిలో అటూ యిటూ పచార్లు చేయసాగాడు. సిగరెట్ ముట్టించాడు. దాని సవతల పారేశాడు. మరొకటి ముట్టిం

(55-వ పేజీ చూడండి)

"ఎవరూ రోడ్డుమీద ఉమ్మెయ్యకూడదు" అన్నాడు వాడు.

"ఎలకూచి బాల సరస్వతి లేడూ...దయానంద సరస్వతి లేడూ" అన్నాను.

"నాకు ఆడపేరొద్దు. వాళ్లు గొప్పవాళ్లు ఏ పేరున్నా చెల్లుతుంది. అలెగ్జాండరు తన పేరు అక్కుపక్షి అని మార్చుకున్నా అతని విగ్రహాలు చెక్కడం మానరు" అన్నాడు వాడు.

ఐదు నిమిషాలు గడిచాయి.

"నా పేరు విన్నవాళ్లు నేనెలా వుంటానో చెప్పెయ్యాలి. అలావుండాలి నా పేరు" ఒక పేరు చెప్పి.

"ఇదిచూడు. ఇది చూడగానే నిత్యం నాట్యంచేసే వ్యక్తి పరీక్షు పోయినా మెలికలు తిరుగుతూ చేతులుతిప్పే అబ్బాయి జ్ఞాపకం వొస్తాడుకదూ. అది నీకు సరిపోతుంది" అన్నాను.

"ఏడిశావ్ లే" అన్నాడు. వాడు పుస్తకమంతా తిరగేసి ఓ పది మధురాతిమధురమైన పేర్లు పోగుచేశాడు. "రామమోహన్, నాగరాజారావు, శ్రీనివాసరావు, నళిని, రజని, శశికాంత్, కమలాకర్..." వాటినన్నిటినీ కలిపి కష్టపడి ఓ పేరు తయారుచేశాడు.

"వెధవా! ఈ పేరుమాత్రం ఘర్లాంగు పొడుగు లేదూ! నీ కిష్టమైతే సరి! అందుకే తా వలచింది రంభ, తా మునిగింది గంగ అన్నారు" అన్నాను.

'అయితే నేనుపంపే ప్రతికథకీ నా పేరు కోసం ఓ అర్ధకాలం కేటాయించవలసిందేనా!' అన్నాడు హీనస్వరంతో.

ఇదిజరిగి పదేళ్లయింది. వాడిప్పుడు తన పేరు పూర్తిగా సగర్వంగా చెప్పుకుంటాడు. వాడికథల్లో పేర్లుకూడా మధురంగా వుండాలని చూడుడు. వాడిపేన్నేమే అటువంటిది. "ముష్టిశ్రీ!" ఆ పేరు మీరూ చూసేవుంటారు. అందుకే అనుభవం చక్కనిగురువు అంటారు.

★

చాడు. ఒక్కదమ్ము లాగాడు. దానిని గూడా అవల పారవేశాడు. ఈప్రకారంగా టిన్నులోనుండి సిగరెట్టు తీయనూ ముట్టించనూ, అవల పారవేయనూ, టిన్ను ఖాళీ చేశాడు. కోపంతో శరీరమంతా కంపిస్తున్నది. ఇప్పు డేమిచేయాలి? ఏమి చేయగూడదు? అనే ప్రశ్నలు ఆయనను బాధింపసాగాయి. అదృష్టవశాత్తు కాళిందీదేవి ఆ సమయంలో అక్కడలేదు. ఉంటే యేదో ఘోరం జరిగేదే. కోపం విచక్షణజ్ఞానాన్ని నశింపజేస్తుంది.

ప్రొఫెసర్ కిరణశంకర్ క్రిష్టియన్ కాలేజీలో ప్రొఫెసర్. మూడువందల యాభై రూపాయలు జీతం వస్తుంది. వయస్సు పాతిక, ముప్పై సంవత్సరాలకంటే ఎక్కువుండదు. అందమయిన వాడనే చెప్పవచ్చు. ఎం. ఎస్. సి. ప్యాసవగానే యీ కాలేజీలో ప్రొఫెసర్ ఉద్యోగం దొరికింది. ఇతని తెలివితేటలకు కాలేజీ ప్రిన్సిపాలు గూడా ముగ్ధుడయ్యేవాడు. అందుచే యితనంటే ప్రిన్సిపాలుగారికి కెంతో ప్రేమ. కిరణశంకర్ మంచి వక్త. డిబేట్లలో గూడా పాల్గొంటుండేవాడు. కాలేజీ విద్యార్థులాడే నాటకాలలో డైరెక్టరుగా పనిచేసేవాడు. వేషాలు వేసేవాడు. విద్యార్థులకు, ఇతర ప్రజలకు ఆయనంటే యెంతో గౌరవం. అభిమానంగూడా. చిన్నవయస్సులోనే అందరి ఆదరాభిమానాలను సంపాదించుకొన్నాడు.

ఒకప్పుడు అకస్మాత్తుగా ఒక బంగాలీ యువతిని ప్రేమించాడు. ఆ అమ్మాయి బి. యస్. సి. సీనియర్ చదువుతున్నది. అందమైనపిల్ల. శరీరసౌష్ఠవంగూడా చక్కగా వుండేది. నాటకాలలో వేషాలు వేసేది. వీ రిరువురి ప్రణయగాథ లోకానికి వెల్లడైంది. కాలేజీ అధికారులవరకూ పోయింది. ఈ అపవాదు బాపుకోవాలని ప్రొఫెసర్ చాల ప్రయత్నించాడు. కాని లోకాన్ని మూయడానికి మూకుడున్నదా? ఇలా కొంతకాలం జరిగితే, తన ఉద్యోగానికే రాజీనామా చెప్పవలసి వస్తుందనుకొన్నాడు.

కాని ఒక విచిత్రసంఘటన జరిగి ప్రొఫెసర్ గారు యీ ఆపదలోనుండి బయటపడ్డారు. ఆ పిల్ల తండ్రికి యీ విషయం తెలిసి ఆమెను తీసుకొని వెంటనే కలకత్తా వెళ్లి, ఆ అమ్మాయిని ఒక రైల్వే ఆఫీసరు కిచ్చి పెండ్లిచేశాడు.

ప్రొఫెసరుగారి కీవిషయం చాల బాధ కలిగించింది. కాని 'అభావే విరక్తి' అన్నట్లు సమాధానపడ్డాడు. "ఛీ! పోతే పోయింది. లేకుంటే ఆ స్కాండ్రల్ తో రోజూ పోట్లాడవలసి వచ్చేది. ఆ పిల్ల తండ్రిగూడా ఉన్నతాధికారే. అత నిలాంటి విషయాలను సహించలేడు. ఈ విషయం మా ప్రిన్సిపాలుగారికి తెలిసినా ఆయనా సహించడు. ప్రిన్సిపాలు అసలైన కాథలిక్. అందుచే యిలాంటి విషయా లాయన చెవినిపడరాదు. ఏమి జరిగిందో జరిగింది. ఆ అమ్మాయి అలా కలకత్తా వెళ్ళిపోవడం మంచిదైంది.

కాని ఆ అమ్మాయి రూపాన్ని తన హృదయ ఫలకంపైనుండి చెరిపివేయలేకపోయాడు. అతని జీవితంలో యిదే ప్రథమ ప్రణయం. అందుచే దాని మధురిమ అద్భుతము, అపూర్వము, అసమానము.

ఆమె జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా ప్రొఫెసరు మనస్సు మనస్సులో వుండదు. చిన్న విషయంగూడా అతని మనస్సును కలతపెడుతుంది. ఈ బాధను కనపడకుండా చేయడానికై అతను అనేక ప్రయత్నాలు చేసేవాడు.

ఇలాంటి సమయంలో కాళింది తండ్రి వివాహ ప్రస్తావన తెచ్చాడు. కాళింది ఫొటో చూచాడు. తరువాత ఆమెనుగూడా చూచాడు. సరే నన్నాడు. చైత్ర శుద్ధ పంచమినాడు వివాహం జరిగి పోయింది.

కాళింది నిజంగా మంచి శీలవతి. ఆమె ముఖంలో యెప్పుడూ చిరునవ్వు వెన్నెలలు చిందులాడుతుంటాయి. సరళస్వభావ. ఆమె తన గృహాన్ని స్వర్గధామంగా, ఆనందమయంగా చేయడానికై ప్రయత్నించేది. భర్తమాట జవదాటేదికాదు. అతనిని సుఖపెట్టడానికి సర్వదా ప్రయత్నించేది. పెండ్లికాకపూర్వం తన భర్త మరొక అమ్మాయిని ప్రేమించాడన్న విషయం ఆమెకు తెలిసింది. దానితో ఆమెకు కొంచెం బాధ కలిగింది. కాని యీ విషయం భర్తదగ్గర యెప్పుడూ యెత్తేదికాదు.

ప్రొఫెసరుగూడా వెనకటి ప్రణయగాథను మరచి కాళిందిలో నూతన ప్రణయాన్ని పొందడానికి ప్రయత్నించేవాడు. కాళిందికి విశ్వాసం కలిగేలా ప్రవర్తించేవాడు. ఆమెమాటను జవదాటేవాడుకాడు. ఇలా కొంతకాలం సంతోషంగా గడిచిపోయింది. అప్పుడు ఆ బంగాలీ యువతి జ్ఞప్తికి వస్తే మాత్రం కాళిందిమీద విసుక్కునేవాడు. చిరాకును వెలిబుచ్చేవాడు. అలా రెండుమూడు రోజులు గడిచాక మరల మామూలు ధోరణిలో పడేవాడు.

కాళింది యిదంతా గ్రహించక పోలేదు. కాని ఆమె బయటకు పొక్కనీకొడు. ఆమెకు దుఃఖమొచ్చేది. ఏడ్చేది. కాన యేమి చేయగలదు? తన దుఃఖాన్ని తనిలోనే అణచుకొనేది.

తన పూర్వ ప్రణయగాథ కాళిందికి తెలియదని ప్రొఫెసర్ గారి నమ్మకం. అలాంటి నమ్మకంతోనే అతను కాళిందితో కాపురం చేస్తున్నాడు.

ఆ నాడు తలనొప్పిగా వున్నదని కాలేజీకి సెలవుపెట్టి పెందలకడనే యింటికి వచ్చాడు. వచ్చిచూస్తే యేమున్నది? కాళింది యింటివద్దలేదు. ఈ కమలా పండ్లు యెదురుగా కనిపిస్తున్నాయి. ఈ అందమైన కమలా పండ్లను చూస్తుంటే కమ్మని, మధురమైన భావా లుత్పన్నమాతున్నాయి. నాకు యిలాంటి పండ్లు పంపించే వారెవరున్నారు? నేనేమీ పోలీసు అధికారినన్నా కాదే, ఎవరైనా బహుమతులు పంపడానికి! ఇవి తప్పక కాళింది కొరకు పంపబడినవే. ఎవరో ఆమె పూర్వపరిచితుడు, బహుశా ప్రేమికుడై వుండొచ్చు, పంపించి వుంటాడు. లేకుంటే ఆ నీలికవరు అంతభద్రంగా తన పెట్టిలో పెట్టి తాళం యెందుకు వేస్తుంది? ఇంకా విచిత్రమేమంటే ఆ కవరు తెల్లదికాదు నీలవర్ణంది. ప్రియులు వ్రాసుకునే ఉత్తరాలు సాధారణంగా నీలపు కవర్లలోనే పెట్టి పంపిస్తారు. తెల్లరంగులో కీర్తి ప్రతిష్ఠ లేగాని ప్రణయముండదు.

కాళింది రావడం ఆలస్యమౌతున్న కొద్దీ అతని అనుమానం బలపడసాగింది. నిప్పు తొక్కిన కోతిలా యింట్లో చిందులు వేయసాగాడు. అతని క్రోధాగ్ని ప్రజ్వలింపసాగింది.

కాళింది మెల్లగా గడపలో అడుగుపెట్టింది.

"ఈ పండ్ల బుట్ట యెక్కడనుండి వచ్చింది?" అని గద్దించాడు.

ఈ పిడుగుపాటుకు కాళింది ఉలిక్కిపడింది. తన భర్తలో యిలాంటి ఉగ్రస్వరూపాన్ని ఆమె యెప్పుడూ చూడలేదు. ఆమెకు భయం గూడా వేసింది.

ఆమె భయాన్ని చూచి ప్రొఫెసరుగారి అనుమానం మరింత బలపడింది. భార్య కులట, పాపి, అని నిర్ణయించుకొన్నాడు. లేకుంటే భయపడవలసిన అవసర మేమున్నది?

కాళింది మారు మాట్లాడలేదు.

"ఏయ్! నిన్నే, ఈ బుట్ట యెక్కడనుండి వచ్చింది?" అని మరల ప్రశ్నించాడు.

కాళింది యేమీ జవాబివ్వకుండా కొంగునవున్న తాళం చెవులు తీసుకొని గదిలోకి వెళ్లి పెట్టె తెరచి నీలికవరు తెచ్చి అతని చేతిలో పెట్టింది.

కవరుపైనున్న అడ్రసు చూడగానే

ప్రొఫెసరుగారి ముఖం పాలిపోయింది. ఆ కవరు తన పేరనే వచ్చింది!

కవరు చించి చదువసాగాడు. ఒక్కొక్క పంక్తి చదువుతుంటే కృష్ణపక్షు చంద్రునిలా అతని ముఖకవళికలు క్షీణింపసాగాయి. అతని ముఖంలో కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు. ఆ ఉత్తరము, ఆ బుట్ట పంపిన వ్యక్తి ఆ బంగాళీ యువతి!

ప్రొఫెసర్ కిరణ శంకర్ చేతిలో నుండి ఆ ఉత్తరం అప్రయత్నంగా క్రిందపడింది. కాళిందీదేవి కింకర్తవ్యతా విమూఢురాలై అతని ముఖంలోని పరివర్తనాన్ని గమనిస్తూ నిలబడి పోయింది. ★

(హిందీనుండి అనువాదం:

"ఎంతో పరిమళము! ఎంతో పుష్ప సువాసనవంటి తాజాదనము!"

అని కృష్ణకుమారి చెప్పుచున్నది

లక్స్ టాయిలెట్ సబ్బులోని విలువుండే క్రొత్త పరిమళము నాకు యిష్టము."

సినీమా తారలు చేయుచున్నట్లు చేయండి—ప్రపంచమందలి మిక్కిలి సొగసైన వనితలు చేయుచున్నట్లు చేయండి. శుద్ధమైన తెల్లని లక్స్ టాయిలెట్ సబ్బుయొక్క సమృద్ధియైన పరిమళమగు నురగ మీ చర్మమునకు యింకా నూతన కాంతిని, మనోల్లాసకరమైన క్రొత్త సౌందర్యమును గలిగించును.

మీకు సౌందర్యమునిచ్చు ప్రతిదిన స్నానానికి పెద్ద సైజు బిళ్లను వుపయోగించండి.

లక్స్ టాయిలెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 457-X52 TL

భారతదేశంలో తయారుచేయబడినది